Regd No. N. 46 / M 3813

102636

విడిప్రతిక వెల ఒక అణా

మా ప్రచురణములు

గోలకొండ కవుల సంచిక ... గయోపాఖ్యానము (ప్రాచీన...) ... ఉచ్ఛలిత వ నాటకము ... ... పరిశోధనం ... ధరలన్నీ తాలగింపబడినవి, గోలకొండ పత్రికాలయం

గోలకొండపత్రిక

ప్రతి సోమ గురువారములందు వెలువడు జాతీయ పత్రిక

హిందువుల పండుగలు

కర్త. సు. ప్రతాపరెడ్డి

300 పుటల పుస్తకాలు వెల ౧ రూ॥ మాత్రమే.

మేనేజరు గోలకొండపత్రిక

సంపుటము ౧౮ ★ హైద్రాబాదు, దక్కన్. శా. శ. ౧౮౬౪ వృషసం॥ర పుష్య బ॥ 3 (3-౧-౧౯౪౩) సోమవారము. ★ సంచిక ౮౮

బ్రిటిషు సేనలు జపాను సంస్థానంలో పోవుట

జపానుకు దక్షిణాన జపాను సేనలను గట్టిగా ప్రతిఘటించుట

మలయాలో యుద్ధ విశేషాలు

డిసెంబరు ౨౯వ తేదీనుంచి 31వ తేదీవరకు వచ్చినవార్తలనుబట్టి మలయాలో జరుగుచున్న యుద్ధమందు ముఖ్యతమవిశేషము ౨౯వ తేదీనాటికి బ్రిటిషుసేనలు జపానునుండి ఇంకను దక్షిణానికిపోయి స్థానాలనేర్పరచుకొనుట మలయాలో తక్కువ యుద్ధము జరుగుచుండుటతప్ప క్రొత్తమార్పేమియు లేదు. బ్రిటిషుస్థానములపై జపానీయుల విమానాలును, జపానీయులస్థానాలపై బ్రిటిషువిమానములును దాడులుచేయుచున్నవి. ఈదాడులలో కొన్ని పెద్దవాటినిమాత్రము పేర్కొనవచ్చును. క్వాంటనుపై జపానీయువిమానాలు డిసెంబరు ౨౭, ౨౮, ౩౦వ తేదులలో బాంబులనువేసినవి. ఇక్కడికి బ్రెంగనునుండివచ్చిన జపానీయ సేనలను బ్రిటిషుసేనలు చూచినవట. ఇది మలయా తూర్పుసముద్ర తీరమధ్యమున్నది. డిసెంబరు ౨౯, 30వ తేదులలో సింగపూరుపై జపానువారలవిమానాల బాంబులనువేసి కొద్దిగామాత్రమే నష్టముకలిగినదట. సింగపూరులోనిప్రజా పరిపాలనాధికారము సైనికాధికారులవశముచేయబడినది. ఈమేరకుఆజ్ఞ డిసెంబరు ౨౯వ తేదీన జారీ యైనది.

బ్రిటిషువారివిమానాలు జపానీయులవిమానాశ్రయమున్న సుంగీపటానిపై డిసెంబరు ౨౮, ౨౯, 30వ తేదీలలో బాంబులువేసినవి. అనిన తేదిన క్రిందనుండిన ౧౧జపానీయువిమానములు ధ్వంసమైనవట. డిసెంబరు ౨౯వ తేదీన తూర్పుతీరలాండులో ఉండే జపానీయులవిమానాలపై బ్రిటిషువిమానాలు బాంబులువేసి ధ్వంసము చేసిరి.

చైనాలో యుద్ధము

హాంగుకాంగుపడిపోయినప్పటికిని అధైర్యపడక చైనావారలు కౌలూను పరిసరాల్లో జపానీయులతో ప్రతిఘటనచేయుచునే యున్నారు. ఈచర్యచే మలయాలోను ఫిలిప్పైనుదీవులలోను జరుగుచున్న పోరాటములలోకి జపానువారలు మరికొన్ని సేనలుపంపకుండ బ్రిటను అమెరికాలకు ఈవిధముగా తోడ్పడుచున్నారని వారలు తలంచుచున్నారు. కాని చైనావారిచర్యకు జవాబుగాజపానీయులు ప్రారంభించిన క్రొత్తచర్యలతో కాంటను నుండి హాంకేవుపోవు రైలుబాటకుతూర్పున నాలుగువందల మైళ్లలోపలదిని దాటినారు. ఇంకనుమహా విజృంభణగానే ముందుకుపోవుచున్నారు. అందువల్ల ఇది చైనావారికి చిక్కుస్థితిగానే యున్నది.

బర్మాకు క్రొత్తగా ప్రధానసేనానిగా నియమింపబడిన హటన్ గారు బర్మారక్షణకు ... రక్షించుటకు కలసిన సౌకర్యములన్నియు కరిగానున్నవని ధైర్యముగానున్నానని జనవరి ౧వ తేదిన చెప్పినారు. అందువల్ల బర్మాపైకివచ్చినవారలను తిప్పికొట్ట తిరిగివేయ గలననికూడ చెప్పినాడు. ... ఇండియాలోను, బర్మాలోను, బ్రిటిషుసేనాధిపతులు సుగురునుకలిసి ఇంతవరకుముందుగ ప్రోత్సహించి వచ్చుచున్నశత్రువునుఆపి ముందుకురాకుండ చేయుటయే ప్రధానముగనుండినపద్ధతినిమాని త్వరలోనాపై ముందుకుపోయి శత్రువుల ... నిచ్చినది.

కాని ఆస్ట్రేలియాకు పూర్వముప్రధానిగనుండిన మెంజీస్ గారు డిసెంబరు ౨౯వ తేదీనగావించిన ఒకప్రకటనలో తమకుమలయాసంరక్షణకట్టుదిట్టములు దుర్బలములు గానున్నసంగతి ఒకసంవత్సరముక్రిందనే తెలుసునని, తాములండనుకుపోయి బ్రిటిషుప్రభుత్వాధికారులతో ఆసంగతి తెలిపిచెప్పి, మలయాలోవిమానాలు ఇంకాఎక్కువగాకావలెనని చెప్పియుంటిననియు, కానితనమాటవల్ల ప్రయోజనములేకపోయిననియు డిసెంబరు 31వ తేదిన ఒకప్రకటనలో చెప్పినారు. అయితే బ్రిటిషుప్రధానిచర్చిల్ గారు డిసెంబరు ౩౧వ తేదిన కెనడాప్రధానరంగము ఆటావాలో డిసెంబరు 31వ తేదిన పత్రికలప్రతినిధులతో ముచ్చటించుచు సింగపూరుజపానీయులను ప్రతిఘటించి ఆక్రమణముగాని చూపగలదనియు, హాంగుకాంగులో సాధ్యమైనంతఎక్కువకాలము ప్రతిఘటన చేసియున్నందువల్ల ఎంతో అనుకూలమైనదనియు చెప్పినారు.

ఫిలిప్పైనులలో యుద్ధము

ఈఫిలిప్పైనులలో యుద్ధసేనలనిమాత్రము ఇక్కడకు నాలుగు గొప్పవిమానవ దళాలు వచ్చినట్లే కనబడుచున్నవి. ఉత్తరమునుండి దక్షిణమునుండియుకూడ జపానుసేనలుమహాసంరంభముగా మనీలాకు చేరుకొని వచ్చుచుండుటవల్ల అమెరికను సేనలు వెనుకకుపోవుచున్నవి. అమెరికాకాపనపథ సేనానాయకుడు ... అమెరికాకు విలువనకే నష్టకము లేదనియు, అసలు ఫిలిప్పైనుదీవులు అమెరికాకు దూరముగుట చేదావికట్టుదాయము గాక ఘోరమైనదనియు చెప్పినారు. ఇంకను చాలానిరాశలుకలుగవచ్చుననికూడ చెప్పినారు. మొత్తముమీద మనీలాగతినిషయమై అమెరికనులు సందేహిస్తు చేయుచున్నారు. మనీలాను గొప్పకోటలన్నిటిపైనను జపానీయ విమానములు బాంబులు వేయుచు వాటిమీద ... ఆక్రమించుకొనుచున్నవి. మనీలాదీవియందు ఇంకను ఈశాన్యభాగమందు జపానువారల ఒత్తిడి ఎక్కువగుచున్నది.

లింగాయన్ సముద్రశాఖనుండి అమెరికావారిసేనలు లేచిపోయినవి. మనీలాసముద్రశాఖకు 31 మైళ్లదూరమందు ... జపానీయసేనలు చేరుచున్నవి. ఈ కోటకు మనీలా ... పావుగంట ఒకఎవరున్నది-దానిపేరులగునాడీచే చెల్లవు.

డిసెంబరు ౨౯వ తేదిన జపానీయునౌకలలో సేన ... శాఖ ద్వార అవతరించుకానిచ్చుకోట దిగుట ... చూపించినవిగాని అమెరికాసేనలచే తరిమివేయబడినవి.

మిడ్వే దీవులుమాత్రము అమెరికావారల వశములోనేయున్నవి.

ఇకవిమానాలదాడుల సంగతి జపానీయ విమానాలనుండి బాంబులు కారిగోర్, మనీలా సింధుశాఖ మనీలానగరములపై డిసెంబరు ౨౯, ౩౦ తేదులలో వేయబడినవి.

అమెరికావారి జలాంతర్గాములు మరిరెండు జపానీయునౌకలను ముంచివేసినట్లు డిసెంబరు 30వ తేదిన వార్తవచ్చినది.

అలాస్కాసమీపములో జపానీయువిమానాలు సంచారము చేయుచున్నట్లు కనిపించుచున్నవట.

న్యూజీలాండు ప్రాంతమందు చర్య

ఓషన్ దీవిపై జపానీయువిమానాలు ఈడిసెంబరు ౨౯వ తేదిన బాంబులువేసినట్లును కొద్దినష్టముమాత్రమే అందువల్లకలిగినట్లును న్యూజీలాండు ప్రధానమంత్రి ... నౌరుపైకూడ బాంబులువేయబడెనట. కానిగిల్బర్టుదీవులపైకి విమానాలు ... రాలేదట.

డచ్చివారిదీవులపై చర్యలు

డచ్చి - ఈస్టిండీసుదీవులయందుమ ... ఆలో మెడాన్ విమానాశ్రయమందు జపానీయ విమానాలనుండి బాంబులదాడులుజరిగినట్లు డిసెంబరు ౨౯వ తేదీకిముందు రెండుమూడు రోజులనుండి వ్యాపించినవదంతులు అసత్యములని తేలినది ... డిసెంబరు ౨౮వ తేదిన ... బోర్నియోపైకి ... జపానువిమానాలు బాంబులను వేసినవి.

బోర్నియోమీదికి జపానీయులు ... ప్రారంభించినవని తెలిసినది.

బోర్నియోదీవిలో చర్య

ఇక్కడిసారవకోవ కుచింగుపట్టణము జపానీయుల వశమైనట్లు సూచించినది.

జనవరి ౧వ తేదినాటి విశేషాలు

టోక్యో, బెర్లిన్ వార్తలచే వాయవ్యమలయాలో జపానీయులను ఆపలేక దక్షిణమున బ్రిటిషుసేనలు ఆపుచుండినట్లును సింగపూరుపై జనవరి ౧వ తేదీనజపానువిమానాలు బాంబులను వేసినట్లును, సింగపూరునుండి ౧౦౦ మైళ్లదూరములో నున్న క్వాంటన్ విమానాశ్రయమును పట్టుకొంటిమని జపానువారలు ఆమాటనుఒప్పుకొనవీలులేదని బ్రిటిషువారలును చెప్పుచున్నట్లును, మలయాతూర్పుభాగమందు జపానుసేనలు కోటబారునుండి ఎక్కువదూరముముందుకు సాగినట్లును మలయాబ్బరుకోటను హ్రదయమువంటిదగు కౌలాలంపూరుయొక్క ఓడరేవగుస్విటెన్ హాంపై జపానువిమానాలదాడులు తీవ్రముగానుండుటచే సేనలకు కొద్దినష్టముకలిగినట్లును, సుంగీపటానిపై బ్రిటిషువిమానాలు మరల దాడిచేసినట్లును తెలిసినది.

తాయిలాండు శత్రువుయొక్క ప్రదేశమని బ్రిటిషు ప్రభుత్వము ప్రకటించినారు.

బర్మానుంచి భారతీయులు భారతదేశానికి నిరంతరముగా వచ్చుచునేయున్నారు. భారతదేశపు వైస్రాయిగారు భారతదేశములోఎక్కడగాని శత్రువువిడిగచో దుర్మార్గులెల్లరును మున్నగువని జరుగవచ్చును కాబట్టి అట్టివి చేయువారలకు సైనికాధికారులచే విచారణలు చేయించి మరణదండనలనుకూడ విధించుటకును, ప్రభుత్వాధికారులఆజ్ఞలను ధిక్కరించువారలకు కొరడాదెబ్బలశిక్షలను విధించుటకును రాష్ట్రీయ ప్రభుత్వాధికారులకు అధికారము నిచ్చినారు.

శ్రీ.శ్రీ. పిఠాపురం మహారాజావారు

౧౧వ ఆంధ్రనాటకకళాపరిషత్ప్రారంభకులు.

★

శ్రీ.డి.వి. సుబ్బారావుగారు

ఆం. నా. క. పరిషదధ్యక్షులు.

చైనాలో షాంఘాయి, క్యాంటన్, హాంకౌ, టీన్ట్సిన్, పెకిన్ పట్టణాలలో బ్రిటిష్ప్రభుత్వ సంబంధులును, అమెరికాప్రభుత్వ సంబంధులును నగుఅధికారులు హోటళ్లలోను, అక్కడి తమ రాయబారి కార్యాలయాలలోను ఉంటున్నారు. వారలక్కడినుండి లేచిపోవీలులేదు.

చైనాలో హూనాను రాష్ట్రములో చాంగ్షాకు ఈశాన్యమున జపానుసేనలు ... ఉత్తరమున చేరుచున్నవి. చైనాసేనలు వాటితో భయంకరముగ పోరాడుచున్నవి. చాంగ్షా వద్ద చైనాసేనలు చేరుచున్నవి. హైనాన్ దీవి ఉత్తరతీరమున రెండు ముఖ్యస్థానాలను చైనావారలు తిరిగిపట్టుకొన్నారట. షాన్సీకు వాయవ్యములో హాంగ్కౌ - సింగ్పోకైలుబాటకు దక్షిణమునకూడ ఉభయసేనలకును యుద్ధముజరుగుచున్నది.

ఇండోచైనా జపానుకు లొంగినతర్వాత బర్మారోడ్డువల్ల ప్రయోజనము తగ్గుతుందని భయపడి చైనావారు ౧౯౪౦లో అస్సాంమీదుగా ఇండియాకు ఒకరోడ్డు వేయించుటకు ప్రారంభించినట్లు ఇప్పుడు ఒకవార్త తెలిసినది.

తాయిలాండు ప్రాంత ... జపానీయసేనలను గొనిపోవుచు ఉండిన ఓడలు ముంచివేయబడినవి.

ఫిలిప్పైనులలో మనీలాదీవియందు జపానుసేనలతో అమెరికావారి సేనలు ఘోరముగా పోరాడుచున్నవట. అమెరికాప్రభుత్వ యుద్ధశాఖాకార్యదర్శియగు స్టిమ్సన్ గారు జనవరి ౧వ తేదిన చెప్పినమాటలలో జపానీయ సైనికులు గొప్ప యోధులని చెప్పిరి. కాని తుదకువారిని నోడించెదమనినారు.

జపానువారల జలాంతర్గాములు పసిఫిక్ సముద్రము నాటుకొనియుండు అమెరికావారి తీర ప్రదేశాలపై దెబ్బలువేయవచ్చునని నౌకాధికారి నిమిట్జు గారు ఒకహెచ్చరిక చేసినారు.

చైనానియంతయగు చియాంగ్ కైషేకు గారు తమప్రజలకు ఇదతేసిన నూతనసంవత్సర సందేశములో జపానువారలు ఇండియామీదికికూడ పోవచ్చుననియు, అన్నిదురవస్థలకును తాము సిద్ధపడవలెననియు, ఒకపెట్టుదాటినతర్వాత మిత్రులందరివారు శత్రువుకుమించిరి. నిర్వాగ అరనియును తెలిపినారు.

లిబియాలో యుద్ధము

లిబియాలో యుద్ధములోపెద్దవిశేషాలేవియు లేవు. బెనిఘాసివద్దనుండే జర్మను, ఇటాలియను సేనలు ... సముద్రమును ... బ్రిటిషువారు వాటినిదక్షిణమున ... డిసెంబరు ౨౯వ తేదిన ... మారడ్లవద్ద ... దుర్గాలలో దక్షిణమువైపు వాటిని బ్రిటిషుసేనలు ... బ్రిటిషుసేనలు ... చెప్పుచున్నారు.

తరీసేద్యము - తెలంగాణము

ఎస్. శ్రీపతిరావుగారు

మన రాష్ట్రములో నూటికి ౮౦ పాళ్లు కర్షక వృత్తిచే జీవించుచున్నారనుట అందరికి తెలిసిన విషయమే—రాష్ట్రములో పన్నులభారమధికమగుటచే రైతులు నానాటికి కృశించుచున్నారు తెలంగాణము ప్రాంత భూములు నిస్సారములు, గుట్టలు రాళ్లు,ఇసుక, దుబ్బ చవటభూములచే నిండియుండుటచే మెట్టరబ్బి మొదలగు పైరులు సంతృప్తికరముగా ఫలింపజాలవు దానికి తెలంగాణా రైతు బీదరికము తోడైనది

తెలంగాణా ప్రాంతంలో నీటి వసతి బాగా లేదు ఇప్పుడిప్పు వర్షవృద్ధి ఎక్కువగుచున్నది అచ్చటచ్చట ప్రాజెక్టులున్నను మొత్తముపై చిన్న చిన్న చెరువు లెక్కువగానున్నవి అందుచే ఈ ప్రాంతరైతులకు తరీసేద్యమే ప్రాధాన్యము, అయిన దానికి తగినఫల మనుభవించుటలేదు. పంట ఎక్కువపండించాలంటే భూమిలో బాగాఎరువు వేసి సారవంతంగావుంచేటందుకు పరిశ్రమచేయాలి, కొత్తరకపు వ్యవసాయపుపనిముట్లు వుండాలి కొత్త ఆధారములైన విత్తనములు సకాలమునకు నాటాలి, ఇన్నిటికిని కావలసినడబ్బు ఈడబ్బు తెలంగాణారైతు భరించగలడా? షాహుకారో జాగీర్దారో మాలమాలమునువాడు కర్షకుల యందే తక్కువవడ్డీలకు సాహుకారులకు కొలువు వాడు తిరుగుకొక వేరుభిన్నకారణం కట్టుకొనుట కొకపంచాయతి వస్తుండు కొత్తనిద్ధ కట్టెక్కలేదను డి భరించగలడు కానిటికి పరిష్కారమైయున్నయెడ వు ఇచ్చట భూములకు తగినవిలువ నిమ్మటకు రెండుఎరువులు గూర్చియే వాడుచున్నారు అందులో పచ్చిరొట్ట ఎరువు అంతటలభింపదు ఇకమిగిలినది పశువులఎరువు

రైతుకు పశుసంపద ఎక్కువ ముఖ్యమైనది అది లేనిది రైతు నిలువజాలడు దానిచే రైతుకెన్నో లాభములుండును ఈపశుసంపద వృద్ధికావాలంటే మేతబయళ్లవసరము అదిఇచ్చట కొరవడ్డంగా వున్నవి రైతు పన్ను చెల్లించునని సేద్యముచేయనది మరియు పశుచికిత్సాలయములు (గ్రామీణ అవసరములకు) లేవు ప్రభుత్వమువారు ఏర్పాటు చేసినవి జిల్లాతాలూకా ముఖ్య స్థానముల ధనికవర్గములకే పరిమితమైయున్నవి ఇన్నికారణాలచే మనదేశపశుసంపద క్షీణించినది. ఇతర దేశముల తో పోల్చిచూస్తే ఈ క్రింది అంకెలను గమనించుడు

దేశము	౧౦౦ఎకరములకు పశువుల సంఖ్య	౧౦౦ఎకరములకు గొర్రెల సంఖ్య
ఆస్ట్రేలియా	౨౫	౧౩౨
న్యూజిలాండు	౧౩౦	౧౫౪౮
దక్షిణాఫ్రికా	౧౨౦	౫౮౮
బ్రిటిషుఇండియా	౬౦	౭

బ్రిటిషుఇండియా పశువన్ని రెండుకోట్లకెక్కువ యందున్నది ఆప్రకారము మనదేశమునకు ౧౦౦౦కి౨౦ పశువులు ౩౫౦గొర్రెలుండును.ఈపశుసంపదచే రైతు భూమిలెట్లు బలమువ్వగలదో పశుసంపద ఎట్లు వృద్ధిపరచగలడో అప్పన్నకొంచమైనను ధనికవర్గవాస్తమందున్నవి బీదకర్షకులు రిక్తహస్తులు

ప్రభుత్వంవారిచ్చట తరీసేద్యమును మధ్యఆధారక్షేత్రములయని నిర్ణయించి ఒకరకముగా నిర్ణయించినారు దానివల్లరైతు ఉత్తరదశ అలుకుమందుటచే మొ కాలమత్క్రమించి సర్కారోగ క్రిమికీటకాదులచే పైరులు వశిస్తున్నాయి క్రొత్త చెరువు కింద వున్న ఖుష్కీపొలాలు తరీగామార్చబడుటతోడనే తరీపన్ను విధిస్తున్నారు ఈ పొలాలు సరిగాపండక పన్నులభారంచే ఎందరో స్వంతపొలాలకు రాజీనామాయిస్తున్నారు ఇక్కడి వ్యవసాయ సేద్యనిర్బంధం, క్రొత్తపొలాల మార్పుట తక్కువ పశుసంపదవలన ఫలితం చాలతక్కువగానున్నది భూవర్గంచే బలములేనిపశువులచే మరియు ఇతర కారణాలచే నేమిమన ప్రాంతము లెక్కలో సగంవిస్తీర్ణం సాగుబడియగుచున్నది ఫలితాలు సగమునకుతక్కువగా పండుచున్నవి దామాషా ప్రపంచఫలితాలలో మనబ్రిటిషుఇండియాఫలితాలు తక్కువయని క్రిందిఅంకెలు తెల్పును,

ఇటలీ	జపాను	బ్రిటిషుఇండియా
ఎకర ౧కి	ఎకర ౧కి	ఎకర ౧కి
౩౫౦౦ పౌనులు	౩౩౩౦పౌ	౧౦౩౦ పౌనులు

దాదాపుగకర్షకునికి ౧౨౪ పౌ ౫౪ పల్లాలు [౧౦౦ సేర్లకుఒకపల్లా ౨ పౌనులకు ఒకసేరు]

ఈఫలితాల కొరకు బ్రిటిషుఇండియా ౫౪ పల్లాలుచేలలో మనతెలంగాణాలో ౪౪ పల్లాలుఫలితం తేలకుండు, ఇదేమాదిరి బ్రిటిషుఇండియామరియు హైదరాబాదు ప్రభుత్వ విభాగాన్ని మాస్తాము ఇక్కడపార్కులనికిపొలాలకు ఎకరాకు రు ౧౦నుండి ౨౦వరకున్నది ఇంతకన్నమంచిపారం కలభూములు నీటికలవుతున్నాయి మద్రాసుప్రాంతమందు ఎకరాకు రు ౫నుండి౧౦వరకున్నదని తెలియుచున్నది పంజాబులో నీటిపొలాలకు ఎకరాకు రునుండి రు ౬-౧౦ వరకున్నదని తెలియుచున్నది ఇక్కడి నిస్సారములైన భూములచే తక్కువఫలితం మరియు పశుపంపదవేలేదు, ఎక్కువపన్నులచేతను ఈ పన్నులవిధానమెన్ని రేట్లు భారముగానున్నవో స్పష్టమే అందుచే రైతు లెన్నిటికిని ఋణము పొందున్నారు

ఇప్పటి తెలంగాణవిధానంలో ఎన్నో కష్టాలున్నవి ఏకంబుల సేద్యానికి నిర్ణయప్రాణి అందులో ఒ అంతా పండి పోకాదని, రైతుల్వంతాని కాపోతే బలవత్తరమైన ధర్మంబలి మన్నిటిరాలి అప్పుడు గిరాయిలకు గ్రామోద్యోగులకు ఎన్నో ముడుపులు చెల్లించవలెను, కాని పన్నులుతగ్గించుటకు ఇష్టముపైబడిన బావులక్రింది సేద్యమునుగురించి విచారించిన బావుల్వ్యవసాయక్షేత్రమే స్వకాయష్టముపై రైతుసిద్ధంచేసుకున్నవి అందులో ఫలితం బహుశ్రమజారిమే దానిలో కొక్కెంగిలజ్ఞ బీదకర్షకుని రక్షణిందుకును మరికుడుదు గాక లేకుండవలెను నిర్ధారణములాని పొలమును కంటిరెప్పవలెకాచుకొనును ఎక్కడ మోటకొట్టి వాడాకింపల కెట్టి కెజెలు దినమునకు ౩౦౦ తులుపోనిచ్చిన పనిచేయును అది మంచిగాఫలించినచో ఎకరాకు ౫౧పల్లా ధాన్యంచేలను భావి నీరు ఉడుకునురియు బలముకలిగియుండుటచే ఎకరాకు ౫౧పల్లాలు పండును మిగతవాటిలో ఈ మాదిరిఫలి చను మోట ౧కి ఎకరాలుసేద్యంచేసిన ౧౦ పల్లాలు పల్లాలకు కట్ట చోటపన్న వరకున్నను అల్లీకూపాయలవిధంగాపంచివేయవలెను రు ౧౦ గంటిదనం రు,౫ఉపయోగించులు రు...

తలుపుదర్లు (అసార్లు కొన్ని కొన్ని సమయముల లో ౩సార్లు) రు ౫జాచి అమిది మొదలగునవి రు౨౬ దానాబాపన్న రు ౫ గ్రామోద్యోగుల ఆకట్నాలు రు ౯ దామాదిగ నికి శాల్లుమొదలగునవి ఇచ్చిన దుకు (కొన్ని ప్రాంతాలలో పంటలో ౧౦వభాగం కొన్ని చోట్లలో మొటకు ౧౨౪ పల్లాలు యిచ్చుఆచారం) రు ౫ కర్షకమ్మగ్గము ...రు౧౦దరిదానికి రు ౫ చిల్లరఖర్చులు- ఇవిపో గా రైతుకుమిగిలినవి గారూపాయులు- దీనివలన రైతుకెంతలాభమో ఎంతనష్టమో విచారించగలరు-

ఇక ఇక్కడ బావుల క్రింద భూములపై నుండు తరీపన్ను మరెచ్చటలేదు. ఇది ఎకరానికి రు ౫-౭ నుండి రు ౧౨వరకున్నది ఇది న్యాయమైనదో అన్యాయమైనదో వేరేచెప్పనక్కరలేదు. దీనిఫలితంగా రైతులు బీదవారలు అప్పులఎక్కువై క్రుంగిపోయినారు- ఎంతోకాలంనుండి రైతులువీటినితగ్గించుమని మొరపెట్టుకొనగా ఈ ౨-౩ సంవత్సరములనుండి ప్రభుత్వంవారుబావులకు ఉత్తమ ఖుష్కీధారాను తాత్కాలికముగా విధించినారు- అందులో అందరూ లేరూ అయాకట్టుఅనువిభేదములను కల్పించి రైతులను నానాటి కపీడించుచున్నారు

కాలువపారకం పొలములు బావులమాదిరిస్వకాయకష్టంచే పండింపబడేటివి-దానికి రాత్రింబవలు కాలువలుతోడుటకు మైళ్ళకొలదిపోయి ౫ కొలలవరకు కష్టపడినను బావులమాదిరి ఫలం లేదు చెరువుపారకం భూములసమానముగా పండును పన్నుకూడ చెరువుపారకంవలె తీసుకొనబడును దీనికిని బావులకుఏమియు వ్యత్యాసం వుండదు ఇకపన్ను తేమాదిరి తీసుకొవలెనో తెలియదు దీనినివారించుదము

కొందరుచులకాయలు ప్రజానాయకులు ఆన్నతరీభూములపై కొళ్లత ఖుష్కీపన్ను నిర్ణయించి నీరుతీసుకొనువారు నీటిపన్ను లేక మరునిప్రకారము మాదిరి- విధించుటలేదు రాములు నిప్రాయపడుచున్నారు-కాని అదిపానకలవన ప్రాంతరైతులందరకు నష్టపడ్డవని అభిప్రాయపడినందుకు ఈమనలందరు గాక-అదెట్లనిన,బ్రిటిషుఇండియాప్రాంతంలో గొప్పలు కయకులు గొప్పజీవనదులున్నవి పొలములకెండుసార్లు ప్రసంవత్సరము సేద్యముచేయుచున్నదు ఎప్పుడు నీరుండవు ఎప్పుడుదున్నుటంటే ఒలిమిపు లకు వర్గధియుండును. భూమిసప్పుడప్పుడు దున్నుకుండుటచే తగినబలమునిచ్చునవి విత్తనము కట్టుబడుఅనగను కొన్నినమయాలలో మెట్టదర్యం లాభముండును అచ్చటిభూములుసారవంతము. జలాశయములకు పెల్లుమారుమండును పై ఐ సేద్యంచేసిన ఆపుకుపట్టునుంచిఫలితం తేలును ఇక్కడనీటివసతికొరకు తోట మొత్తముపై చిన్న చెరువు లెక్కువగానున్నవి ప్రతిసంవత్సరమును దురసమేలేదు కొన్ని ఒక సారిసేద్యమునకు నోచు పార్లుపండవలసియుండును ఒకసారిసేద్య మనువారలు చెరువు లెక్కువగానుయున్న ఇప్పటిపాలములన్నీ చెరువుతుకు సీరులు పొలముల చెరువుపనిపారంలోనుండుటచే ఖుష్కీసేద్యమునే చేసిన జపుకుపట్టీఫలితంలేకుండును పొలములు స్వారములోనుచే ఖుష్కీ-అనిన రెండి ౩-౪ రు లపవ్వరలకు ఎంతోపట్టించే పూర్వఫలిత్తవనప్పుడు అయినను ౨-౩సంవత్సరములకొకసారి చెరువులు నిండిన ఒక సారిఫలితమువచ్చినచో చాలును అందుచేతలను.ఇచ్చటెంతో నష్టపడియుండును తరము గానేయుండెను రైతులప్పుడున ఖుష్కీపన్ను చెల్లించవలసినదే-దానిచే రైతుకు ఇష్టమేదంటే ఎన్నో కష్టనష్టముకు సుపును అదిఖామము ఇచ్చటఫలిదేను కాని అచ్చటచ్చటనున్న ప్రాజెక్టులక్రిందిభూములకుమాత్రం అదిధానం ఇ మాంసమునుగానుండును అందుకొరకుమమున్న తేరిధనమునకు విధిస్తేగాను మనవో విచారించుకోవలెను డబ్బుకు శౌకర్యములకులచేయుట భావ్యము అదియేమాదిరిసాయం లోబాగుండును- ౧౨ప్రాజెక్టు సారకంధూమిక కొళ్లత ఖుష్కీకి పన్ను నిర్ణయించి నీరుతీసుకొనువారు ఎందరీకిపన్ను మద్రాసుప్రాంతముతో నిర్ణయించుట చెరువుపారకంభూములకు ప్రస్తుతవిధానమేయుంచి తరీసేద్యమునకు పుల్లపున్నకాలకులనిర్ణయించుట- దీనిచేతను కారెటు ఎకరముకు సేద్యంఅవును ఎక్కువ క్రిమికీటకబాధ యుండదు. పన్ను లెక్కువ కలప్రదేశమునను ఏకరానకు ౧౦ కిమించకూడదు. తెలంగాణప్రభుత్వమార్సి రైతులపన్నుపై పేర్కొనుమునదలట- 3 వంటపారకం భూములకు ఏకసంవత్సరం ౦ంటకెక్కువపాతకన్న ఎక్కువ పసిందుటవలనపై అవిరెతనుకులున్న పారించి పసిమంచెను-సర్కారు క్రొత్త, గోరి,ఆదిమహాబేలనా, ఆయాకట్టులను భేదములుతీసి వేసి బావులక్రింది సేద్యంతరీ వస్వరిత్యాగచాలేది భూలుబుడిక,యూరం,పోంద, మొత్త, నారుకొలసు ... బబ్బాకల పక్షరిపకొంటలవలెను మొదలగునవి యక్తమునుచే నీరుపారకభూములపై పరిహర సేదామా) ఖుష్కీపన్నుమాత్రమే పరికొనుట- పన్నులవిధానం ఇలవిధను గానుండుటకే ఆ ప్రభుత్వసభలను వారు తీర్మానించిన వుజ్ఞాపకమున్నది-

అధ్యక్షుల పర్యటన

(ఓ-వి-) దేవరకొండ, బహమన్ ౨౭-

ఆంధ్రమహాసభాధ్యక్షులగు శ్రీ రావి నారాయణరెడ్డిగారు, అగ్రాసనంగు సెక్రటరీ శ్రీ పట్టికోట ఆళ్వారుస్వామి, నల్లగొండజిల్లా సభాధ్యక్షులగు శ్రీ ఎం-నారాయణరెడ్డి, జిల్లాసభా సంయుక్తకార్యదర్శి శ్రీ కే- వెంకట్రామారావుగార్లతో ప్రత్యేక మోటారులో నల్లగొండనుండి ౨౬ బహమన్ శనివారమునాడు సాయంత్రము బయలుదేరి దేవరకొండ తాలూకాకుచెందిన గుడిపల్లిగ్రామము నకు వెళ్ళిరి అక్కడిస్థానికులకు ఆంధ్రోద్యమము గురించి ప్రబోధించిరి.ఆంధ్రమహాసభ గ్రామకమిటీ స్థాపింపబడెను -శ్రీ నిమ్మల నృసింహారెడ్డిగారు అధ్యక్షులుగను, శ్రీ కడ్తం సత్యనారాయణరెడ్డిగారు ఉపాధ్యక్షులుగను శ్రీ ఎస్-వెంకటరెడ్డి, వార్ల అంజనేయులుగార్లు కార్యదర్శులుగను, మరియుగురు కార్యనిర్వాహకసభ్యులుగను ఎన్నుకోబడిరి- శ్రీఅధ్యక్షులవారు లోగా నెలకొల్పింపబడియున్న "ఆంధ్రగ్రంథాలయము"ను వీక్షించి, తిరిగిబయలుదేరి రాత్రిగం౧౧-౦లవరకు దేవరకొండకు చేరుకొనిరి

౨౭బహమన్ నాడు శ్రీ అధ్యక్షులవారుసపరివారముగా బయలుదేరి "శ్రీ రామచంద్ర గ్రంథాలయమునకువెళ్ళి వీక్షించిరి- భూమ్యాదాయశాఖామాత్యులగు శ్రీ టాక్కూరుగారితో కాలమానపరిస్థితులను తెలుపుకొని, సహాయము కోరుటకువచ్చిన తాలూకా గ్రామాల రైతులతో వివరముగా మాట్లాడించినతర్వాత దేవరకొండనుంచి బయలుదేరి యిదేతాలూకాకుచెందిన పెద్దఅర్వ ర్లపల్లికివెళ్ళి, ఆంధ్రోద్యమముగురించియు, ప్రభుత్వమువారి వెట్టిచాకిరినియమములను గురించియు వేగారివారికిని గ్రామరైతులకును తెలిపిరి- తర్వాత బయలుదేరి మధ్యాహ్నమువరకు మిర్యాలగూడెం చేరుకొనిరి-

తిరిగి ఆదేరోజు పగలు గం౩-౩ లకు శ్రీ అధ్యక్షులవారు సపరివారముగా మిర్యాలగూడెంతాలూకా సంఘాధ్యక్షులగు శ్రీ రామలక్ష్మయ్యగారితోను, తాలూకాసంఘకార్యదర్శి శ్రీ పి-రాంరెడ్డిగారితోను స్థానిక గ్రంథాలయమును వీక్షించి యిదే తాలూకాకుచెందిన దామెరచర్ల, వాడపల్లిగ్రామాలకు వెళ్లి ఆంధ్రోద్యమతత్వము, వెట్టిచాకిరినియమములను గురించి ప్రబోధములరిపి రాత్రిగం౭-౩౦లవరకు యిదేతాలూకాకు చెందిన అలగడపగ్రామమునకుచేరిరి- స్థానిక రైతులతో ఇష్టగోష్ఠి సంభాషణ జరుపబడెను-

౨౮బహమన్ అలగడపనుండి శ్రీ అధ్యక్షుల వారుబయలుదేరి కరివేపల్లి, రామన్నగూడెం గ్రామాలరైతులను, వేగారివారినికలిసి, వారికి ఆంధ్రోద్యమకార్యక్రమము, వెట్టిచాకిరినియమములు, తదితరముఖ్యవిషయములు ప్రబోధించి మధ్యాహ్నమువరకు హుజూర్నగరం-

హుజూర్నగరమునందలి కార్యకర్తలు శ్రీ అధ్యక్షులవారికి స్వాగతమొసగిరి- స్థానికముగ ఇటీవలనే స్థాపింపబడిన "శ్రీవిజ్ఞాననికేతనము"ను వీక్షించినతర్వాత స్థానికవర్తకుల సమావేశమునం వర్తకులవిధులు, కర్తవ్యమునుగురించియు, ఆంధ్రోద్యమ కార్యక్రమము గురించి తెలుపబడెను-తిరిగియిదేరోజు శ్రీ అధ్యక్షులవారు తాలూకా కార్యకర్తలగు శ్రీ జి సీతారాంరెడ్డిగారితో బయలుదేరి చిలుక్కూరుగ్రామమునకు వెళ్లిరి-నాత చిలుక్కూరు గ్రామవాసులు మిక్కిలిఉత్సాహము తో స్వాగతమొసగిరి-వారికి ఆంధ్రోద్యమ కార్యక్రమము ప్రబోధింపబడెను- తర్వాత క్రొత్త చిలుక్కూరుకువెళ్ళి స్థానికుల ప్రోత్సాహమున "రైతు గ్రంథాలయము" స్థాపనము శ్రీఅధ్యక్షులవారుజరిపిరి-తర్వాత సాయంత్రము వరకు మళ్లా బేతవోలుగ్రామమునకు వెళ్లిరి- రైతులు మిక్కిలిఉత్సాహముతో స్వాగతమొసగిరి-

(ఓ వి) హైదరాబాదు,బహమన్ ౩౦

నిరా ఆంధ్రమహాసభాధ్యక్షులగు శ్రీరావి నారాయణరెడ్డిగారు సపరివారముగా ౨౯ బహమన్ మంగళవారమునాడు ఉదయము బేతవోలు నుండిబయలుదేరి నల్లబండగూడ గ్రామమునకువెళ్ళి గ్రామరైతులతో బలోతాదారులతో ముచ్చటించినతర్వాత అక్కడినుండిబయలుదేరి మధ్యాహ్నము గ ౧౧-౦లకు సూర్యాపేటకుచేరిరి-స్థానికులు కార్యకర్తలు ఉత్సాహముతో స్వాగతమొసగిరి- అందరును స్థానికగ్రంథాలయమునందు సమావేశమైరి- గ్రంథాలయపక్షమునను పద్మశాలీయులపక్షమునను-యితరరైతులపక్షమునను శ్రీఅధ్యక్షులవారికి సన్మానపత్రములు సమర్పించుకొనిరి- ఇష్టగోష్ఠిసంభాషణతర్వాత శ్రీ అధ్యక్షులవారు సపరివారముగా యిదేరోజు సాయంత్రం గం ౫-౦లకు ఫణిగిరిమీదుగా రాత్రికి తాటిపాములగ్రామమునకు చేరుకొనిరి-

౨౯బహమన్ ౧౩౫౧ బుధవారము ఉదయము శ్రీఅధ్యక్షులవారు సపరివారముగా కాలినడకతో వర్ధమానుకోటగ్రామమునకువెళ్ళి వెట్టిచాకిరి-వర్తక నియమములుచదివివినిపించి ఆంధ్రో

ద్యమ కార్యక్రమము విపులముగా గ్రామీయులకుతెలిపి అక్కడినుండి బయలుదేరిగం౧౧-౩౦ లవరకు జనగామకుచేరుకొనిరి- ఈరోజు ఈ గ్రామమునందు జరుగవలసిన బహిరంగసభను మతి లభింపకపోవుటచే అనుజ్ఞ దొరకలేదనువిషయము శ్రీఅధ్యక్షులవారినిసందర్శించిన సందర్భమున తెలుపబడెను- యిదేరోజు జనగామ తాలూకాగ్రామమగు వడ్లకొండలోకూడ బహిరంగసభజరుగవలసియుండెను- దానికికూడా ప్రభుత్వానుమతిలభించనికారణమున సభజరుగలేదను విషయము గ్రామీణులకు తెలుపుటకై శ్రీ అధ్యక్షులవారుసపరివారముగా వడ్లకొండగ్రామమునకువెళ్ళి గ్రామీణులకావిషయము తెలిపి అక్కడినుండి బయలుదేరి సర్వేశ్వరగ్రామము గుండ్లమునకువెళ్ళిరి అక్కడి గ్రామీణులకు ఆంధ్రమహాసభాకార్యక్రమము బలోతాదారులకు వెట్టిచాకిరి నియమములు తెలుపబడెను- అక్కడి నుండిబయలుదేరి రాత్రివరకు కొలనుపాకగ్రామమునకు చేరుకొనిరి-విద్యావారసందర్భమున స్థాపింపబడిన [సరోజినీ రాత్రి పాఠశాల] పాఠశాలను సందర్శించిరి- నల్లగొండజిల్లా సంఘాధ్యక్షకార్యదర్శులగు శ్రీ-ఎం-నారాయణరెడ్డి కే, వెంకట్రామారావుగార్లు పాఠశాలాభివృద్ధికై సందేశమిచ్చుచు జిల్లాసంఘమునుండి కొంతద్రవ్యసహాయము చేయువాగ్దానమొసగిరి-తర్వాత శ్రీ మహాసభాధ్యక్షులవారు సపరివారముగా యిటీవల గ్రామీణులచే కట్టబడిజాగీరుఅధికారులచే స్వాధీనపరచుకొనబడిన భవనమునువీక్షించిరి-

౩౦బహమన్ గురువారమునాడు శ్రీఅధ్యక్షులవారు భువనగిరితాలూకా గ్రామములకు గొలనుకొండ మొదలగు గ్రామములకు జిల్లాఅధ్యక్ష కార్యదర్శులు నల్లగొండకును అగ్రాసనంగుసెక్రటరీగారు హైదరాబాదునకును బయలుదేరిరి-

పాలెం పాఠశాల

(ఓ వి) ౨౫-౩-౧౩౫౧ఫ-

మాగ్రామమగు పాలెం నిజామాబాదు జిల్లాలో ఆర్మూర్ తాలూకాలో చేరినది-ఇక్కడ సర్కారీ పాఠశాలగలదు, ఇందులో యిద్దరు ఉపాధ్యాయులు, మరియు ౭౫మందిచదువుబాలురగలరు ఈబడిలోనుక్కడ ప్రధానోపాధ్యాయుడు కమతత్తముడు సెలవుపెట్టి నాల్గునెలలనుండి రాలేదు. వారికి నాల్గుసంవత్సరములకు మునుపు కమతమునకరణముండి వారి పిల్లలకు తిరిగివచ్చిన కొన్నిదినములకే ౨౦లేక ౭౫మందిపిల్లలవరకు కూడినారు వీరికి సహాయోపాధ్యాయుడు వచ్చి నాల్గుమాసములు అయినగాని వచ్చినవెంటనే యిక్కడకలరావ్యాధి సంభవించినందున నిజామాబాదకుపోయి అక్కడ కచేరీలో పనిచేస్తున్నాడు మూడుమాసము లగడిచెను-ఇంతవరకు వచ్చుటలేదు

అనాథ శవదహనము

మహబూబాబాదుజిల్లాలోని చాందాజిల్లాలో "తిరుచితహాళ్" అనే గ్రామంలో జగన్నాథంఅను ౭౦సం-వయస్సుగల విశ్వబ్రాహ్మణుడొకడు చనిపోయెను అతనికి సుమారు౭౦సం- వృద్ధుడగుతండ్రియు, భార్యయుతప్ప వేరెవరును దిక్కులేరు శవమును తీసికొనుపోవుట వారి కులమువారెవ్వరును కనిపించుకొనలేదు అందుచేతనిపోయినవాని తండ్రి హైదరాబాదు జీవరక్షా ప్రచారకమండలివారి సహాయమును కోరిరి మండలిపక్షమున యస్ కృష్ణస్వామినాయుడు ఈశ్వరాచార్య బీవిశ్యరాచారి, తుల్జారామ్ మున్నగువారు అయ్యర్గరాత్రి శైత్యమున్నగునవితీసికొని యాశవమును కొనిపోయి దహనముచేసిరి

గ్రామ దుస్థితి

(ఓ వి,) ౨౫-3-౫౧ఫ

తేళ్ళ గ్రామముకు తీవరము తాలూకాలో [illegible] సంవత్సరామాయము [illegible] కొగలవు అబ్కారిఆదాయము రు ౨౦౦౦-౩౨౦౦ లు ప్రతిసంవత్సరము- లోకల్ ఫండ్ రు-౧౦౦ వసూలు అవుతూవున్నవి- కాని లోకల్ ఫండ్ నుండి యీ గ్రామమునకు యేపోకర్యా లులేవు- గ్రామంలో త్రోవలు అధ్వాన్నముగా నున్నవి- రాత్రి అంధకారవశంకష్టంగా వున్నది- లోకల్ ఫండునుంచి త్రోవలు బాగు చేయించవలసిన ముఖ్యావసరము గలదు- ఇక్కడ లోకల్ ఫండుచావడీకొరకు-పరిశుభ్రోద్యోగులువచ్చినమార్తీపోతీనుపయోగిస్తుండ్రు వీరికి చావడీయు-ప్రజలకు ఒకవ చిన్నబావియైనాలేదు-ఒక లోకల్ ఫండు పాఠశాల పిల్లలవిద్యకై అవసరమున్నది-

ఈగ్రామంలో దోమలబాగ ఎక్కువగా వున్నది-ప్రజలు శ్రీ బాధలనుపడుచున్నారు-సాయంత్రము ౬గంటలనుండి ఉదయము ౬గంటలవరకు దోమలబాధచెప్పనలవికాదు- మలేరియా వ్యాధులు ఇతరజాడ్యాలుకల్గుచున్నవి- ౧౦౦ మంది వరకు పిల్లలు యీబాధను గురిఅవుచున్నారు.

నూరుపల్లి

బస్సుకండక్టరులవల్ల కలుగుచున్న కొంతమ్మాత జరిగినటువంటి పరాధవములు ఎందరికోజరిగినవి. నేను స్వయముగా జూచితిని- యీకండక్టరు ప్రతి టిక్కెట్టుపై ఒకసైస ఎక్కువపుచ్చు వసూలు చేయుచున్నారు పైస యివ్వనివారికి టిక్కెట్టు యివ్వరు- ఇట్లు,

ఘనటూరంగారెడ్డి, సాకిన్ నూరుపల్లి తాలూకా పాఖాల్

గోలకొండపత్రిక

వృషనామ సం॥ర పుష్య బ॥ 3

సోమవారము

హైద్రాబాదుప్రభుత్వ గ్రంథాలయము

హైద్రాబాదు ప్రభుత్వ గ్రంథాలయానికి ౫౦ ఏండ్లునిండినవి అందుచేత దాని స్వర్ణోత్సవము కొన్ని దినాలక్రిందట జరిగెను. ఈసందర్భములో దీనినిగురించి పత్రికలలో కొన్నిసంగతులు విమర్శింపబడెను. అయితే ఆనందకరమగు విషయమేమనగా ఆవిమర్శలను ప్రభుత్వమువారు వెంటనే మన్నించినారు. గ్రంథాలయానికి సెలవులెక్కువగా ఉన్నవని అన్వేషించగా వాటిని తగ్గించి యికముందు సంవత్సరానికి ౯ దినాలసెలవులు మాత్రమే యుండుననియు ఒకగురువారము తప్ప తక్కిన దినాలలో అది ప్రతిదినము ఉదయము ౮ గంటలనుండి రాత్రి ౮ గంటలవరకు తెరచియుంచబడు ననియు తెలిపి ఆప్రకారమే ఏర్పాట్లుచేసినారు.

ఈగ్రంథాలయ చరిత్రనుగూర్చిమన ప్రభుత్వప్రకటనశాఖవారు తమహైద్రాబాదు సమాచారమాసపత్రికలో కొన్ని విషయాలు వ్రాసినారు. ఇది ౧౩౦౦ ఫసలీలో అప్పటివిద్యామంత్రియగు నవాబ్ ఫక్రుల్ ముల్కు బహద్దరుగారిచే స్థాపింపబడెననియు ౫ఏండ్లకాలములో ౩౮౨౬ గ్రంథాలు తెప్పించిరనియు అందు ౨౫౪౫ ఉర్దూ, అరబీ, ఫార్సీ గ్రంథాలుండెననియు ౧౩౩౯ ఫసలీలో వార్షికముగా ప్రభుత్వమువారు దీనికై ౨౦ వేలిచ్చిరనియు అందుసగము ప్రాచ్యగ్రంథాలకును సగము ఇంగ్లీషుగ్రంథాలకును వినియోగించిరనియు, గడచినమూడేండ్లలో మొత్తము ౧ లక్ష ౩౫ వేల రూపాయలీ గ్రంథాలయానికి ప్రభుత్వమువారిచ్చిరనియు ఇప్పుడు మొత్తముగ్రంథాలు ౫౭౪౪౮౭ వరకున్నవనియు, దీనికిప్పుడు ఒకగొప్ప రాజభవనము ముచుకుందా (మూసీ) నదీతీరములో కట్టినారనియు అదిగాక మ ఘ. వ. నిజాంగారు ఇటీవల గ్రంథాలుంచుటకు అవసరమగు పరికరాలకు ఒక లక్ష రూపాయాలు ఇప్పించినారనియు తెలపినారు ఇవన్నియు ప్రశంసనీయములగుముచ్చటలే.

ఇట్టి గ్రంథాలయములో ౧౯౪౦ లో ప్రతిదినము చదువుకొనువారి సంఖ్యసగటున ౩౨౭ వరకుండెనని తెలిపినారు “దీనివలన గ్రంథాలయమెంతప్రజానురంజకముగా ఉన్నదో తెలియుచున్నది” అని ప్రభుత్వ ప్రకటనశాఖవారు తెలిపినారు. “గ్రంథాలయమింకను ఎక్కువ ప్రజోపయోగకరముగ ఉండునట్లు చేయుటకు ఆలోచనలు జరుగుచున్నవి” అని ప్రకటనశాఖవారి తుదిమాటగానున్నది అదే అందరున్నూ కోరేవిషయము మొత్తముహైద్రాబాదురాష్ట్రమునకు ఈ గ్రంథాలయము మకుటాయమానమైయున్నది మనరాష్ట్రములో ఇంతకన్న మించిన గ్రంథాలయములేదు. కాని మనరాష్ట్రప్రాముఖ్యమునకు తగినంత గ్రంథసముదాయమింకులేక. భారతదేశమందలి కొన్ని గొప్పనగరాలలో ఇంతకుమించిన గ్రంథాలయములున్నవి. మరియు బరోడాలోకూడ మన గ్రంథాలయముకన్న గొప్ప గ్రంథాలయమున్నది ఆ విషయము మనకిప్పుడు ప్రధానముకాదు కావున అచ్చటి ముచ్చటలో మనకు పనిలేదు

ఈగ్రంథాలయములో విశేషముగా ఇంగ్లీషు ఫార్సీ అరబీ ఉర్దూ గ్రంథాలున్నవని ప్రకటనశాఖవారు తమ మాసపత్రికలో వ్రాసినదానివలన విశదమగుచున్నది కాని వీటితోపాటు ముల్కీభాషలలోని గ్రంథాలుంచు టవసరము సంస్కృతము హిందువులకు చాలాముఖ్యమగుభాష. ఆభాషలోని గ్రంథాలు పండితులకులభ్యమగుటలేదు. గ్రంథముల విలువ ఎక్కువయగుటచేతను సాధారణముగా పండితులు దరిద్రులగుటచేతను దరిద్రుల మనోరథములకేగతిపట్టవలెనో ఆగతిపట్టుచుండును. అందుచేత మన సర్కారీగ్రంథాలయములో సంస్కృతగ్రంథాలను తెప్పించియుంచిన పండితులకు,పరిశోధకులకును అత్యంతోపయుక్తముగనుండును

ఈగ్రంథాలయముయొక్క స్వర్ణోత్సవము జరిగినసందర్భములో తదధికారులు మన మహామాత్యులవారికి సమర్పించుకున్న సన్మానపత్రములో ఇట్లు తెలిపినారు.

> “ అరబీ ఫార్సీ ఉర్దూ ఇంగ్లీషు గ్రంథాలతోపాటుగా తెనుగు మరాటీ కన్నడీ గ్రంథాలుకూడా తెప్పించే యేర్పాటు చేయబడుచున్నది దానికై గాను ఏటేటు ప్రభుత్వమువారిచ్చు ద్రవ్యములోనుంచి మొత్తము ప్రత్యేకించి తెప్పించుటకై ప్రభుత్వమువారు సెలవిచ్చినారు ”

ఇది కొత్త సంగతి. గొప్పమొత్తమనగా యెంతటి మొత్తమో తెలుపలేదు. తెలుపకున్న నేమాయె మనప్రభుత్వమువారు ముల్కీభాషలపై చల్లనిచూపులను ప్రసరింపజేయుచున్నారను వార్తనువినుటకు ఎంతో ఆనందమగుచున్నది. అందులకై ముల్కీభాషలవారు ప్రభుత్వానికి కృతజ్ఞతాబద్ధులైయుండగలరు ఈ కోర్కెను మాకు జ్ఞాపకమున్నంత వరకు ఏడెన్మిదేండకుపూర్వమే ఆంధ్రమహాసభవారు తెలుపుకొనియుండిరి. అదేవిధముగా హైద్రాబాదు ప్రజావిద్యా మహాసభ వారును తమ మొదటి మహాసభలోనే తీర్మానించియుండిరి

ఈ గ్రంథాలయమునకు ఎన్నియో పత్రికలను తెప్పించుచున్నారు మన రాష్ట్రమందు పత్రికలనన్నింటిని పక్షపాతములేకుండా తెప్పించుట అవసరము అవిధముగా చేయుటచేత మన రాష్ట్రపత్రికలకు ప్రోత్సాహమును గౌరవమును కలుగును

మన ప్రభుత్వ గ్రంథాలయముయొక్క స్వర్ణోత్సవ సందర్భము లో మేమును మా యానందమును ప్రకటించుచున్నాము అచిరకాలములో ఈ గ్రంథాలయము హిందూస్థానమందలి యన్ని గ్రంథాలయములలో మించినదై యుండుగాక యని కోరుచున్నాము

సర్ అక్బరు హైదరీగారు

రైట్ ఆనరబిల్ సర్ అక్బర్ హైదరీగారు జబ్బుతో రెండు మూడు దినాలు కష్టపడియుండిరి వారికి జబ్బు బాధ తగ్గినది ఆరోగ్యమును ఇంచుమించు పూర్తిగాపొందినారని తెలుపుటకు సంతసించుచున్నాము వారికి సంపూర్ణారోగ్యము కలిగి యీయుద్ధకాలములో భారతదేశ సేవచేయగలుగుటకును వారు దీర్ఘాయుష్మంతులై సౌఖ్యముగా ఉండుటకును మేము హృదయపూర్వకముగా పరమేశ్వరుని ప్రార్థించుచున్నాము

కాంగ్రెసు కార్యసమితి తీర్మానములు

బార్డోలి, డిసెంబరు ౩౦–

కాంగ్రెసు కార్యసమితివారు ఈక్రిందితీర్మానములను ఆమోదించినారు

“పోయినకార్యసమితిసమావేశము పదునాలుగునెలలక్రిందట జరిగినది అప్పటినుండి నేటిసమావేశానికి మధ్యప్రపంచము యుద్ధమునఅగాధములోనుపరిలోతుగా మునిగిపోవుచు అత్మవిధ్వంసనకేదారితీయుచున్నది కార్యసమితిసభ్యులు, జైళ్లనుండి బయటికివచ్చినమీదట,తిరిగిసమావేశమై ప్రపంచచరిత్రలో మిక్కిలి విషాదకరమైన యీసమయములో జాతీయఅంతర్జాతీయపరిస్థితులనుగురించి జాగ్రత్తగా ఆలోచించుకున్నారు, ఈవిషమసమయములో ప్రాంతీయసమస్యలకు నూతనప్రాముఖ్యముకలుగుచున్నది యుద్ధము నానాటికి విజృంభించి ఇండియా సరిహద్దులను సమీపించుచుండుటవలన క్రొత్తసమస్యలు బయలుదేరుచున్నవి–ఈపరిస్థితులలో కాంగ్రెసుకుదారిచూపవలసిన భారమును కార్యసమితి భారతప్రజలకు పూర్ణసహకారమున్నచో నిర్వహించగలుగును కాంగ్రెసు సంస్థ అనేకసంవత్సరాలుగా ఎట్టిఆదర్శాలకొరకు పోరాటముసలుపుచున్నదో వాటిని కార్యసమితిగుర్తించుచు అవిప్రపంచపరిస్థితులకూ ప్రపంచస్వాతంత్ర్యసమస్యలకు సమన్వయించునట్లుసమాలోచనజరిపినది, ప్రస్తుతపరిస్థితులలో ఒక్క ఇండియా క్షేమముకొరకేకాకుండా ప్రపంచక్షేమముకొరకుకూడ ఇండియాపూర్ణస్వాతంత్ర్యము కలిగివుండవలెనని కార్యసమితిఅభిప్రాయపడుచున్నది ప్రపంచములో స్వతంత్రజాతులఅన్యోన్యసహకారము కలిగివున్నచో నిజమైనశాంతి స్వాతంత్ర్యము స్థిరముగాఏర్పడగలదని కార్యసమితిఅభిప్రాయపడుచున్నది

కాంగ్రెసుకార్యసమితి యుద్ధముపట్ల దానిపైఖరినిస్పష్టపరచుచు౧౯౩౯ సెప్టెంబరు ౧౪వ తేదినఒక ప్రకటనచేసినది అందులో కార్యసమితి నాజీ,ఫాసిస్టుతత్వాలను తీవ్రముగాఖండించుచు స్వాతంత్ర్యప్రజా ప్రభుత్వవిధానాలను ఉద్ధరించుటనిమిత్తమైనసహాయపడుటకు సంసిద్ధతను తెలియపరచినది– కానిఅందుకుముందుగా బ్రిటిషుప్రభుత్వము యుద్ధాశయాలనుస్పష్టముగాప్రకటించి ప్రస్తుతపరిస్థితులలో సాధ్యమైనంతవరకు వాటిని అనుష్ఠానములో పెట్టవలెనని యుద్ధసహకారానికి ఒకషరతు పెట్టినది స్వాతంత్ర్యము ప్రజాప్రభుత్వము అను ఈరెండు ఆశయాలకై బ్రిటనుయుద్ధము సాగించుచున్నట్లయితే బ్రిటనుఇండియాలోకూడ సామ్రాజ్యతత్వాన్ని అంతమొందించి ఇండియా స్వాతంత్ర్యాన్ని ఆమోదించవలెను

బ్రిటిషుప్రభుత్వపు అభివృద్ధినిరోధక ప్రజాపీడనాయుతవిధానమును సమర్థించుచు బ్రిటనుతరపునతర్వాతజరిగిన ప్రకటనలనుబట్టిమాడగా బ్రిటిషుప్రభుత్వంఇండియాపై సామ్రాజ్యాధికారాలను మరింతతీవ్రముగా ప్రయోగించుటకేనిశ్చయించుకొన్నదనియు భారతీయులను స్వప్రయోజనములకై ఉపయోగించుకొనుటమానదనియు స్పష్టపడినది–

బ్రిటిషుప్రభుత్వంఇండియాలో చీలికలుతెచ్చి అభివృద్ధినిరోధకశక్తులను ప్రోత్సహించి విశృంఖలమైన నిరంకుశాధికారం విధానమును అమలుపరచి భారతజాతీయతకు అవమానకరముగనున్నది గౌరవముగా రాజీపడుటకు కాంగ్రెసు తెలిపిన సూచనలను అన్నింటినీ ప్రభుత్వమునిరసించుటయేకాకుండ మితవాదసంస్థలుగా పరిగణింపబడుచున్నవి తెలిపినఅభిప్రాయాలనుకూడ త్రృణీకరించినది

కనుక భారతీయప్రజల ప్రాథమికహక్కు అరక్షణనిమిత్తమున్నూ జాతీయాదర్శముపు విక్యమును కాపాడుటకును కాంగ్రెసుసంస్థ తప్పనిసరిగా గాంధిమహాత్మునికోరినది బ్రిటిషుప్రభుత్వం చిక్కుపడుచున్న సమయములో సాధ్యమైనంతవరకు దానినిఇబ్బందిపెట్టకూడదని గాంధీగారుఅభిప్రాయపడుచున్నారుగనుక, వ్యక్తిగతపద్ధతులలోనే సత్యాగ్రహోద్యమమును సాగించదలచినారు అందులో చేరేవ్యక్తులకుపరీక్షలుగా గాంధిగారు కొన్నిషరతులువిధించిరి

ఈసత్యాగ్రహోద్యమము ఇప్పటికి పదునాలుగునెలలుగా సాగుచున్నది. అందులో౨౫౦౦౦ మంది కాంగ్రెసువారలు బంధింపబడినారు సరిహద్దురాష్ట్రములో అనేకులమంది సత్యాగ్రహముజరిపినను వారినిప్రభుత్వము అరెస్టుచేయలేదు గాంధిమహాత్ముని నాయకత్వమును దానికితగినట్లుగా భారతజాతికనపరచిన ఆదరణమును సభవారుగౌరవముతో ప్రశంసించుచున్నారు ప్రజలు గాంధీమహాత్ముని నాయకత్వమును ఆమోదించి నందువలన ఈసమయములో ప్రజలకుమరింతబలముచేకూరినదని కార్యసమితి అభిప్రాయపడుచున్నది

భారతదేశస్వాతంత్ర్యమూపట్ల బ్రిటిషుప్రభుత్వవైఖరి ప్రతికూలముగానేవున్నది ఇండియాలో కేవలము నిరంకుశమైనదిగానే బ్రిటిషుప్రభుత్వమునుచు, చిరానుగత ప్రజాశయాలను మనోభావాలనూ అవమానపరచుచున్నది స్వాతంత్ర్యప్రజాప్రభుత్వాలనుఉద్ధరించుటకు తాను యుద్ధము సాగించుచున్నట్లు బ్రిటిషుచెప్పుకొనుచున్నను దానికి ఈయుద్ధమువలన ఎన్నిబాధలు, కష్టాలు దాపరించినను, ఇండియాపట్ల దానివైఖరిమారలేదు ఇప్పుడుజరిగినమార్పులు మరింతదుస్థితికే కారణముగుచున్నవి

ఈమధ్యప్రభుత్వము రాజకీయబాధితులను విడిచిపెట్టినారు కానిదానికిప్రత్యేకముగా ఎటువంటిప్రాముఖ్యములేదు ఆ౦దుకుకారణమైన పరిస్థితులనుబట్టి, ఆటుతర్వాతజరిగినఅధికారప్రకటనలనుబట్టి, రాజకీయబంధీలవిడుదల, ప్రభుత్వవిధానములో మార్పునకు సంబంధించినదికాదని స్పష్టమయినది

ప్రస్తుతము భారతరక్షణ నిబంధనలక్రింద బంధింపబడినడిటెన్యూలు ఎందరోవిచారణలేకుండా జైళ్లలోపడివున్నారు దేశాభిమానము కలిగివుండుట, విదేశపరిపాలనత్వరలోఅంతమొందవలెననియు, ఇండియాస్వాతంత్ర్యము సంపాదించవలెననియు వారుతలంచుటయే వారి నేరముగుచున్నవి,

ఇటీవల అధికారుల్ప్రముఖవ్యక్తులను అరెస్టుచేయుట జెయిళ్ళలో వారి నిరాధరణపొందవలెన విషయాలనుబట్టి ప్రభుత్వముపూర్వరీతిగా పాతపద్ధతులనేఅవలంబించుచున్నట్లు స్పష్టమగుచున్నది

ఇండియాపట్ల బ్రిటిషువైఖరిమారలేదు కాని ప్రస్తుతయుద్ధము ప్రపంచయుద్ధముగా పరిగణమిల్లుచున్నందునను, యుద్ధంఇండియాను సమీపించుచున్నందువలనను ఏర్పడినక్రొత్తపరిస్థితులను కార్యసమితి జాగ్రత్తగా ఆలోచించవలసివచ్చినది

దురాక్రమణకు గురిఅయినట్టియు, స్వాతంత్ర్యమునకై పోరాడుచున్నట్టియు ప్రజలపట్లనే కాంగ్రెసుసానుభూతి కనపరచునుకాని స్వేచ్ఛాస్వాతంత్ర్యాలుగల భారతదేశమొక్కటే జాతీయపద్ధతులలో దేశరక్షణకుపూనుకొని, యుద్ధసంక్షోభఫలితముగా ఏర్పడిన ఇతరగొప్పసమస్యలపరిష్కారానికి తోడ్పడగలుగును

గతచరిత్రనుబట్టి, బ్రిటిషుపట్ల ప్రతికూలభావము అవిశ్వాసముఏర్పడివున్నవి ఈస్థితిలో బ్రిటను ఎన్నివాగ్దానాలు చెప్పినను భారతీయులవైఖరి మారదు ఫాసిస్టు నాజీతత్వాలతోసమానముగా సామ్రాజ్యతత్వము నిష్కృష్టభావముతో నిరంకుశత్వమును సాగించుచున్నప్పుడు పరాధీనస్థితిలోవున్న భారతదేశము స్వేచ్ఛగాను హృదయపూర్వకముగానూ బ్రిటనుకు సహాయపడదు అందువలన బొంబాయి అఖిలభారతకాంగ్రెసు సంఘసమావేశములో ౧౯౪౦ సెప్టెంబరు ౧౬వ తేదినజరిగినతీర్మానము నేటికీకూడా వర్తించుచున్నదని యు కాంగ్రెసువైఖరిని అదినిర్వర్తించుచున్నదని యీ సభఅభిప్రాయపడుచున్నది.

మలయాలోని భారతీయులకు సందేశము

దూరప్రాచ్యభాగాలలోని ప్రజలపట్ల సానుభూతిసూచకముగా కార్యసమితి ఈక్రిందితీర్మానము చేసినది

మలయా బర్మా ఈస్టుఇండీస్ రాజ్యాలలో నివసించుభారతీయులు దురాక్రమణదారుల సంఘర్షణవలన బయలుదేరిన యుద్ధపరిస్థితులలోచిక్కుకొని అనేకబాధలు అనుభవించుచున్నందున వారిపట్లకార్యసమితి సానుభూతి కలిగియున్నది ఇండియాకు సంబంధించినంత, బాధలున్నప్పటికిని అదివిదేశాలలోగలతనపుత్రులక్షేమము మరచిపోలేదు కనుక విదేశాలలోని భారతీయులు ఈసమయములో వారి యొన్నిబాధలు పొందుచున్నను ఐకమత్యముగా, అన్యోన్యసహాయము చేసుకొనుచు వుండవలెనని కార్యసమితి అభిలషించుచున్నది

రష్యాచైనాలపట్ల సానుభూతి

రష్యా, చైనాప్రజలపట్ల సానుభూతిసూచకంగా ఈక్రిందితీర్మానము చేయబడినది –

“విజ్ఞానసాంఘికరంగాలలో మానవాభివృద్ధికి ముఖ్యమైనకొన్ని నూత్నశాలను రష్యాఏర్పరచినది. యుద్ధపరిస్థితుల వలన రష్యాఅభివృద్ధిమార్గానికి భంగమేర్పడుటను చూచి కార్యసమితి దుఃఖించుచున్నది దేశస్వాతంత్ర్యం దేశరక్షణలవిషయములో రష్యాప్రజలు కనబరచిన ధైర్యసాహసాలను కార్యసమితి ప్రశంసించుచు వారిపట్ల సానుభూతి కల్గియుండుచున్నది

చైనాప్రజలు నాలుగున్నర సంవత్సరాలుగా ఎక్కువెదగకుండా అనేకబాధలు అనుభవించుచు శత్రువుతో పోరాడుచు అపూర్వధైర్యసాహసాలు ప్రదర్శించుచున్నందుకు వారిని కార్యసమితి అభినందించుచున్నది

స్థానిక వార్తలు

ఉప్పల్లారెడ్డి బి.ఏ. ఆనర్సు మద్రాసుకార్పొరేషన్ కమిషనరుగారు గతవారం హైద్రాబాదులో కొదినాలుండి మరల మద్రాసుకు వెళ్ళిపోయిరి. వారున్నకాలములోవారు నారాయణగూడా బాలికా పాఠశాలను తిలకించిదానినిచాలాప్రశంసించిరి ఆదేదినము రెడ్డిహాస్టలు భవనాలనుకూడ దర్శించి విద్యార్థులకువారు హితబోధ చేసిరి, తర్వాత హైద్రాబాదు రెడ్డిజనసంఘానికి ౧౧౬ రూపాయలవిరాళమును అనుగ్రహించిరి

•

